సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 13 జూలై 2024 పేజీలు 8

## స్థానిక సమస్యలను పరిష్కరించేలా

# ఇంటింటా ఇన్నోవేటర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రత్యేక ఆవిష్కరణలను ప్రొత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్‌ను ఏర్పాటు చేసిందని,గృహిణి నుంచి పాఠశాలలు,కళాశాలలస్థాయి విద్యార్థులు,విద్యావేత్తలు,వ్యవసాయదారులు ఏవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందన్నారు. మిగతా 2లో

## సమిష్టి పోరాటాల ద్వారానే

# తెలంగాణ వచ్చింది

### పోరాటాలే తెలంగాణను జాతీయస్థాయిలో నిలబెట్టింది : ప్రొఫెసర్ కోదండరాం

### ఉద్యమకారుల గుర్తింపు బాధ్యత కోదండరాం సార్ చేతిలో పెడుతున్నాం: చైర్మన్ కాచం సత్యనారాయణ



ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రజల సమిష్టి పోరాటం కృషి ద్వారానే తెలంగాణ వచ్చిందే తప్ప ఒక్కరి వల్ల రాలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొపెసర్ కోదండరామన్నారు. శుక్రవారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ భవనంలోతెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ కాచం సత్యనారయణ ఆధ్వర్యంలో ఉద్యమకారులు ఆత్మీయ సమావేశంకు ఆయనముఖ్య అతిథిలుగా ప్రొఫెసర్ కోదండరాం, విమలక్క లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరా మాట్లాడుతూ ఉద్యమ సమయం లో తెలంగాణ కోసం సమాజంలో ఉద్యమకారులు ఒక పాత్ర పోషించారని, వారి ఏదో ఒక సహాయం అందుతదేమో అని ఆశ, గుర్తింపు కావాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన రాజకీయ పక్షాలే నిర్వయించలేదని ప్రతి ఒక్కరూ సంఘటితమై పోరాటాలను ఫలితమే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందన్నారు. ప్రజలు తమకు మిగతా 2లో

## రద్దీకి అనుగుణంగా

# ట్రాఫిక్ నియంత్రణ

- భారతదేశంలోనే మొదటి వినూత్న ప్రయోగం -ట్రాఫిక్ మార్షల్స్
- క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం, శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకునే కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి ,సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్,ఎస్ సి ఎస్ సి ప్రతినిధులు రమేష్ ఖాజా, రాజేష్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, మాట్లాడుతూ.. క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేసి పోలీస్ శాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వర్తించాలని ట్రాఫిక్ మార్షల్ కు సూచించారు. అనంతరం జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్ ట్రాఫిక్ మార్షల్స్ ను అభినందిస్తూ వారికి తగిన భరోసాను కల్పించారు. ట్రాఫిక్ మార్షల్స్ కి కంపెనీల సహకారంతో తగిన వేతనం చెల్లించడం జరుగుతుంది. వారు ట్రాఫిక్ నియంత్రణ, పూర్తిస్థాయి విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. వారు ట్రాఫిక్ ఉల్లంఘనలపై తగిన విధంగా రిపోర్ట్ చేస్తారు. ఈ కార్యక్రమంలో రహేజా మైండ్ స్పేస్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీలు శివకుమార్ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి పి. నాగభూషణం, కూకట్పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ మార్షల్స్ తదితరులు పాల్గొన్నారు.



## సమిష్టి పోరాటాల ద్వారానే

# తెలంగాణ వచ్చింది


**మొదటి పేజీ తరువాయి :** తాముగా స్వచ్ఛందంగా ఉద్యమం చేశారు అని, బలిదానాలు చేసి కూడా తమ ఆకాంక్షను అప్పుడున్న ప్రభుత్వాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా ఒక రాష్ట్రం కోసం ఇలాంటి ఉద్యమం జరిగిన దాఖలాలు లేవని అన్నారు. బలిదానాలపై జాతీయస్థాయిలో సరిగా అధ్య యనం జరగలేదని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజలు స్వీయ రాజకీయ అస్తిత్వం కోసమే పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు. పోరాటాలే తెలంగాణను జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. ఉద్యమ సంఘాలన్నీ కలిపి ఒక జేఏసీగా ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఎల్బీనగర్ లో జరిగిన సంఘటనలను పుస్తక రూపంలో తీసుకువచ్చి ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉద్యమకారులపైనే ఉందన్నారు. ఎవరైనా చరిత్రను మర్చిపోతే భవిష్యత్తు ఉండదని, తెలంగాణ వస్తే బాగుపడతామని ఉద్దేశంతోటే అందరూ పోరాటం చేశారని అన్నారు. గత పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు సరైన గౌరవం గుర్తింపు దక్కలేదన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ఉద్యమకారుల గుర్తింపు బాధ్యత కోదండరాం సార్ కి అప్పగిస్తామని, అసలైన నికార్సైన ఉద్యమకారులకే న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇస్తానని హామీ ఇచ్చిందని ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీరంగా రెడ్డి. కప్పాటి పాండు రంగారెడ్డి.పల్లె వినయ్. బీరెల్లి వెంకటరెడ్డి,శ్రవణ్. ఖలీల్,కాచాం సుష్మా తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను పరిష్కరించేలా ఇంటింటా ఇన్నోవేటర్

**మొదటి పేజీ తరువాయి :**వినూత్న ఆవిష్కరణలు దరఖాస్తు చేసుకోడానికి చివరి తేది,ఆగస్టు,3వ తేది చివరి తేదిఅని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రొత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ సెల్‌ను ఏర్పాటు చేసిందని,గృహిణినుంచి పాఠశాలలు,కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు,వ్యవసాయదారులు ఇలా ఇవ్వరైనా ఇందులో పాల్గొనవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే వారు పేరు,వయస్సు, ఫోటో,వృత్తి, చిరునామా,మండలం,జిల్లా,ఆవిష్కరణ పేరు,ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలల్లో రాసి పంపాలని,ఆవిష్కరణ 4 ఫోటోలు,ఆవిష్కరణ వీడియో 2 నిమిషాలు,పైన చెప్పిన వివరాలన్ని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెం.9100678543కు, ఆగస్టు,3వ తేదిలోపు పంపించాలన్నారు. ఆగసు15వ తేది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భం గా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధి కారి ఆర్.రోహిణి,జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేంధ్రరావు, జిల్లా ఉప విద్యాధికా రులు, ప్రధానోపాధ్యాయులు, ఇన్నోవేషన్ మిత్ర వినీత్ సిధార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీవితం ఆదర్శప్రాయం

- పట్టుదల, నిరంతర శ్రమతోనే అత్యున్నత శిఖరాలు - రాజకీయ నాయకులుగా ఎదగాలనుకునే వారికి ఇది ఒక పాఠం - మోడీపై రాసిన 'పవర్ విథిన్' పుస్తకంలో రచయిత బాలు ఉద్ఘాటన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ నాయకత్వం, వారసత్వంపై ప్రముఖ పరిశోధకులు, రచయిత డాక్టర్ రామస్వామి బాలసుబ్రహ్మణ్యం రచించిన 'పవర్ విథిన్' పుస్తకాన్ని హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్‌లో డీన్ మదన్ ఎం పిల్లుట్లా ఆధ్వర్యంలో విడుదల చేశారు. రచయిత కర్ణాటక గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఎన్నో అభివృద్ధి ప్రణాళికలు చేపట్టి ప్రసిద్ధి చెందారు. ఈ పుస్తకం నాయకత్వంపై కొత్త దృక్పథాన్ని, ఆలోచనా విధానాన్ని భారతదేశంలో ఏ విధంగా అమలు చేయవచ్చున్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ సందర్భంగా జరిగిన ప్యానల్ చర్చలో ప్రముఖ మేధావులు తెలంగాణ హైకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ బీ నరసింహాశర్మ, ఇండికా అకాడమీ డీన్ నాగరాజ్ పాతూరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్ డీన్ మదన్ ఎం పిల్లుట్లా మాట్లాడుతూ ఈ పుస్తకంలో పాశ్చాత్య నమూనాలతో భారతీయ తత్వశాస్త్రాన్ని మిళితం చేశారన్నారు. ఈ రెండు భావనల నుంచి ఆలోచనలను సంశ్లేషణ చేయడానికి ప్రయత్నం చేశారని తెలిపారు. ఈ పుస్తకం పాశ్చాత్య భావనలను తిరస్కరించదన్నారు. వివిధ రకాల నాయకత్వ నమూనాలు ఉనికిలో ఉన్నాయన్నారు. అయితే, బాలు వాళ్లందరితో సీరియస్‌గా నిమగ్నమయ్యారన్నారు. నేర్చుకోవడానికి, స్వీకరించడానికి అవకాశం ఉన్న ప్రతిచోటా సమర్థవంతంగా వ్యవహరించారన్నారు. సాధారణంగా భిన్నమైన అభిప్రాయాలను కొట్టివేస్తుంటామన్నారు. అవన్నీ తప్పు అని చెబుతామన్నారు. ఈ పుస్తకం తాజాగా ఉందన్నారు. ఓపెన్ మైండెడ్ ఉండాలన్నారు. మంచి విషయాలను తీసుకోవాలన్నారు. మెథడాలజీ చాలా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. గాఢమైన ఆలోచనలను ప్రజలు ఉపయోగించుకునే రీతిలో అందించారన్నారు. మున్ముందు ఇలాంటి మరిన్ని పుస్తకాలు రానున్నాయన్నారు. ఈ పుస్తకం ప్రజలను ప్రజా నాయకత్వం, ప్రజా సేవ వైపు ప్రేరేపిస్తుందని ఆయన ఆశిస్తున్నారని తెలిపారు. ఈ పుస్తకంలో అనేక లక్ష్యాలు ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా రచయిత డాక్టర్ రామస్వామి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పుస్తకం ఒక వ్యక్తిగత ప్రయాణం అన్నారు. బయట పెట్టేది ఏదైనా దానికి కట్టుబడి ఉండాలనుకుంటానని చెప్పారు. ఇందులో ఏది రాసినా, అది నా పరిశీలనాత్మక విశ్లేషణ, నేను చదివిన వాటిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇది అకడమిక్ పని కోసం ఒక పుస్తకం అన్నారు. ఇది లోతుగా ఉంటుందన్నారు. ఈ పుస్తకం ప్రపంచ ప్రేక్షకుల కోసం అన్నారు. ఈ పుస్తకం రాయడానికి నేను ప్రధాని అనుమతిని కోరినప్పుడు.. ఆయన ఒక షరతు పెట్టారన్నారు. ఈ పుస్తకం నా గురించి కాదన్నారు. ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా వెయ్యి మంది నాయకులు ఉద్భవించాలన్నారు. భారతదేశం ప్రపంచానికి విశ్వ గురువుగా భావించబడాలన్నారు. ఇది గతానికి సంబంధించినది కాదన్నారు. ఈ పుస్తకం ప్రస్తుతం ఉన్న ప్రధానమంత్రి నాయకత్వం, పనితీరుకు సంబంధించినది అన్నారు. గ్లోబల్ లీడర్‌షిప్ కోసం ప్రిస్క్రిప్షన్‌తో కూడిన గ్లోబల్ పుస్తకం అన్నారు. ఇది పశ్చిమం నుంచి వచ్చిన అత్యుత్తమ నాయకత్వ జ్ఞానాన్ని భారతీయ నాగరిక వ్యవస్థ అందించే ఉత్తమమైన వాటితో మిళితం చేస్తుందన్నారు. మనల్ని ముందుకు తీసుకెళ్లే మార్గంగా ఉంచుతుందన్నారు.

## ఇబ్రహీంపట్నం-అనాజ్‌పూర్ బస్సు పున:ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-12) : ఇబ్రహీంపట్నం వయా అనాజ్‌పూర్ మీదుగా హయత్‌నగర్ వరకు గతంలో నడిచిన ఐబీపీ డిపో బస్సును శుక్రవారం తిరిగి పున:ప్రారంభించారు. అనాజ్‌పూర్ గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులతో కలిసి ఇబ్రహీంపట్నం డిపో అధికారులు ప్రారంభించారు. గతంలో ఈ మార్గంలో ఉన్న ఈ సర్వీస్‌ను రోడ్డు మరమ్మత్తుల కారణంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిలిచిపోయిన బస్సు సర్వీస్‌ను తిరిగి ప్రారంభించాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి బస్సును పున:ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు డిపో అధికారులు బస్సును ప్రారంభించారు.

## సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాలకు అశ్విని ఆంజనేయులు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అలేఖ్య పుంజాలను తెలంగాణ రాష్ట్ర బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అలేఖ్య పుంజాలకు పుష్ప గుచ్చాలు అందజేసిన ఆంజనేయులు ఆమెను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజు, అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సమస్య సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కీర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్రెడ్డి, బుడిగ ప్రభు గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు



కాప్రా మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బంధు శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ వంటి సమస్యలతో పాటు గత కొంతకాలంగా కాలనీలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన కార్పొరేటర్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుమారస్వామి, ఉపాధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి కందికొండ దేవేందర్ కార్యదర్శి రాములు, కోశాధికారి పూర్ణచందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బానోత్ రవి, కాలనీ వాసులు పాల్గొన్నారు

## గట్టు గిరి ఖాతాలో సేవా రంగంలో మరో డాక్టరేట్ అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 12): మహేశ్వరం నియోజ కవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో మాతృదేవోభవ అనాధాశ్రమం నిర్వహిస్తున్న గట్టుగిరి ఖాతాలో ఐఎస్ఓ సర్టిఫైడ్ మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవంలో భాగంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి వారికి డాక్టరేట్ ఇచ్చి ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఘట్టగిరి మాట్లాడుతూ... నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చి డాక్టరేట్ పద్మ ప్రతిభ అవార్డు అందించిన మనం ఫౌండేషన్ యాజమాన్యం చక్రవర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తపేట బీజేఆర్ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం టి ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం 250 గజాలు మరియు పింఛన్ అమలయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఉప్పల శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, ఉద్యమకారు లు దెయ్యాల వెంకటేష్, గుడాలి కృష్ణ, చింతపట్ల సుధాకర్, రామ్, భీమరాజ్, లక్ష్మణ్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నాడి పాలకులకు తెలిపేందుకే సమగ్ర కుల గణన సాధన యాత్ర

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కుల గణన అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించి... ప్రజల నాడి పాలకులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సమగ్ర కుల గణన సాధన యాత్ర చేపట్టడం అభినందనీయం అని ఆయన అన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం , బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు... ఈ సందర్భంగా సమగ్ర కుల గణన సాధన యాత్ర సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ... సమగ్ర కుల గణన అనే డిమాండ్ 1950 నుండి ఉందని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిషర్లు ప్రతి 10 ఏళ్లకు ఒకసారి ఈ కుల గణన నిర్వహించే వారని గుర్తు చేశారు. 1950 నుండి ఈ కుల గణన చేపట్టలేదని... 1955 లో కాకా కాలేకర్ కమిషన్ సిఫార్సులను సైతం ఆనాటి పాలకులు పట్టించుకోకుండా కుల గణన చేయలేదని విమర్శించారు. ప్రజల్లో చైతన్యం తీసుకోచినప్పుడే పాలకులు మాట వింటారని... అప్పుడే తమ హక్కులను సాధించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. అనంతరం బీసీ సంక్షేమ



సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఈ నెల 14 నుండి 31వ తేదీ వరకు... కామారెడ్డి నుండి కరీంనగర్ వరకు ఈ సమగ్ర కుల గణన సాధన యాత్ర కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రవేశ పెట్టిందని... అందుకోసమే కామారెడ్డి నుండి ఈ యాత్ర ప్రారంభించి , ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ , అమలు చేసేలా ఒత్తిడి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా , సమగ్ర కుల గణన ప్రక్రియను ప్రారభించి , త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కుల గణన పూర్తయితేనే స్థానిక సంస్థలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు దక్కుతాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్న రిజర్వేషన్లు తగ్గించి , బీసీల గొంతు నొక్కారని... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తప్పిదం చేయకూడదని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన పూర్తి చేస్తే బీసీలందరు అండగా ఉంటారని జాజుల స్పష్టం చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు, విద్యార్థి నాయకులు, పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంగారెడ్డి మనోధర్‌రెడ్డి బర్త్‌డే వేడుకలు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు 9వ డివిజన్ కార్పోరేటర్ సంగారెడ్డి శారధ భర్త సంగారెడ్డి మనోధర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలంలోని శ్రీకొండపోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్బంగా అన్నదానం చేశారు. ఈవేడుకల్లో పట్టణ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు పాల్గోని ఆయనతో కేక్ కట్ చేయించి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువలు కప్పి సన్మానించారు. కార్పోరేటర్లు ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కుతాడి సాయికుమార్, రాజ్‌కుమార్, వేణుముదిరాజ్, పానుగంటి బాబు, పల్లపు రవి, జమాల్‌పూర్ నవీన్, బల్లి రోజాశ్రీనివాస్, బింగి లావణ్యసతీష్‌గౌడ్, ప్రేమల శ్రీనివాస్, గుంద్రాతి లక్ష్మి కృష్ణగౌడ్, కోఆప్షన్ శ్వేతముఖేష్, నాయకులు రమణప్ప, రాగుల అయిలయ్య, శ్రీనాథ్‌గుప్త, నర్సింహులు, అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## దేవాలయాల తరలింపు నోటీసులు బేషరుతుగా ఉపసంహరించుకోవాలి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేవాలయాల తరలింపు కోసం ఇచ్చిన నోటీసులు బేషరుతుగా ఉప సంహరించుకోవాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్‌ను కలిసిన విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు. ఇతర మతస్తుల ప్రార్ధనా స్థలాలు రైల్వే ఆస్తులను ఆక్రమిస్తుంటే చర్యలు చేపట్టని రైల్వే ఎస్టేట్ అధికారులు, వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ దేవాలయాల కూల్చి వేతకు కుట్రలు చేస్తున్నారని ఈ సందర్భంగా విహెచ్‌పి ప్రతినిధులు ఆరోపించారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్టేట్ అధికారుల హిందూ వ్యతిరేక ఎజెండాను విహెచ్‌పి తీవ్రంగా ఖండిస్తుందని వెల్లడించారు.



## బోనాల పండుగ ఉత్సవాల చెక్కులను అందజేసిన కార్పొరేటర్



చైర్మన్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ,ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి సుకన్య సమృూఎద్ధి అకౌంట్ లను తెరిపించారు. చిన్నపిల్లల తల్లిదండ్రులకు ఈ స్కీం భవిష్యత్తులో ఏలా ఉపయోగపడుతుందో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ సీనియర్ పోస్టుమాస్టర్ ప్రసాద్, వై శ్రీనివాసులు, రఘు గౌడ్, సంకీర్తన, మీనాక్షి , నలిని తో పాటు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

### ఘనంగా వనస్థలిపురం భాష్యం

## విద్యార్థుల స్వాగత సమ్మేళనం

**చదువు, సంస్కారంతో కూడిన నాణ్యమైన విద్య భాష్యం సొంతం**

**భాష్యం జెడ్.ఈ.ఓ అంకమరావు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భాష్యం పాఠశాల నూతన విద్యార్ధుల స్వాగత సమ్మేళనం కార్యక్రమం చింతలకుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్.ఈ.ఓ అంకమరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అహుతులను ఆకట్టుకున్నాయి. క్రీడలు, చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అంకమరావు మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థల్లోవిద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్ధులను ప్రోత్సహిస్తున్నామన్నారు. భాష్యం పాఠశాలను ఎంచుకున్న నూతన విద్యార్ధులకు ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా విద్యార్ధులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సురభి థియేటర్‌లో ఆకట్టుకున్న లవకుశ నాటక ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆషాఢ మాస శతాబ్ది బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం ఓపెన్ ఆడిటోరియం ప్రాంగణంలోని సురభి థియేటర్‌లో జరుగుతున్న నాటక ప్రదర్శనలు ఆహతులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా శ్రీ వినాయక నాట్యమండలి వారు నిర్వహించిన లవకుశ నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. నాటక ప్రదర్శన తిలకించిన కళాకారులు, అతిదులు లవకుశ నాటక ప్రదర్శనలో నటుల హావ భావాలు, పద్య పాటవాలను హర్షించకుండా ఉండ లేక పోయారు. సినిమా సెట్టింగ్‌లను తలపించే విధంగా ఉన్న ఆ వాతావరణాన్ని చూసిన ప్రేక్షకులు సురభి కళాకారుల నాటక వైభవాన్ని అభినందిస్తు, సురభి నాటకాన్ని భావి తరాలకు అందించాలనే సంకల్పంతో నాటకమే ఊపిరిగా జీవితాన్ని సాగిస్తున్న శ్రీ వినాయక నాట్య మండలిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆకాంక్షించారు.

# వైదేహినగర్ నార్త్ కాలనీలోని పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపుర ం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్నెంబర్ 1 పార్కును ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి సహాయ సహకారాలతో పార్కులో చిల్డ్రన్స్ ఎక్విప్మెంట్స్, వాకింగ్ ట్రాక్లో వాకింగ్ టైల్స్ ఏర్పాటు చేయడం జరిగుతుందన్నారు. ఈ పార్కులో కొన్ని అవసరమైన ఓపెన్ జిమ్ ఐటమ్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరుతున్నట్లు తెలిపారు. సదరు కాంట్రాక్టర్తో మాట్లాడి త్వరితగతిన పార్కులో కెటాయించిన పనులను చేయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పని చేస్తున్న ప్రజా నాయకుడు తమ కాలనీ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న ఎమ్మెల్యేకు అసోసియేషన్ తరపున ధన్యవదాలు తెలుపుతున్నట్లు పోగుల రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికరెడ్డి అరవింద్రెడ్డి, సామ బుచ్చిరెడ్డి, ముద్దగౌని సతీష్కుమార్గౌడ్, గంగం శివశంకర్, అనిల్చౌదరి, గౌరిశెట్టి మనోజ్కుమార్, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్రెడ్డి, నాగరాజ్, ఆదిత్య, వేణుగోపాల్, కృష్ణ, విద్యాసాగర్, కాలనీ వాసులు మాధవరావు, నాగేశ్వర్రావు, శ్రీనివాస్రావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటరెడ్డిని కలిసిన మల్రెడ్డి రాంరెడ్డి

## ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అదనపు నిధులు కెటాయించాలని వినతి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఎర్రమంజిల్లోని ఆర్ అండ్ బి భవనంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ హరిచందన దాసరిలను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి కలిసి పలు విషయాలపై చర్చించారు. ఎల్బీనగర్ – మల్కాపూర్ జాతీయ రహదారిలో పనామాగౌడన్స్, ఆటోనగర్, హయత్నగర్ లలో నిర్మిస్తున్న అండర్ పాస్లను ఎర్త్ వాల్లకు బదులుగా కాలమ్ స్ట్రక్చర్ తో నిర్మించడానికి కావాల్సిన అదనపు నిధులు సమకూర్చాలని కోరుతు వినతి పత్రం అందజేశారు.

# రియల్టర్ మహేశ్వర్ రెడ్డి చేతిలో మోసపోయిన భూ బాధితులకు న్యాయం చేయాలి

## నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ సభ్యుల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : చట్టవిరుద్ధ వెంచర్స్ వేస్తూ, అక్రమ మార్గంలో ప్రభుత్వ పన్నులను తెగ వేస్తూ వందల కోట్లు సంపాదిస్తున్న మహేశ్వర్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రిపిక, జనరల్ సెక్రెటరీ సాయి తేజ, దుర్గాప్రసాద్ కొల్లు, ఎనుముల సురేందర్ రెడ్డిలతో కలిసి అడ్వైజర్, రిటైర్డ్ తహసిల్దార్ విజయ రాఘవన్ మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, సుభాన్ పూర్ గ్రామంలో రియల్టర్ కుందూరు మహేశ్వర్ రెడ్డి చట్ట విరుద్ధంగా వెంచర్లు వేస్తూ, అమ్మిన ప్లాట్లను అనేక మందికి అమ్ముతూ అక్రమంగా సంపాదిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా మోసం చేస్తూ వందల కోట్లు అక్రమంగా సంపాదిస్తున్నాడని తెలిపారు. 2021 లో 21 ఎకరాలలో వేసిన వెంచర్ల ద్వారా 40 కోట్ల ఆదాయాన్ని సంపాదించి ప్రభుత్వాన్ని మోసం చేశాడని అన్నారు. దీనిపై కొల్లు దుర్గాప్రసాద్, ఎనుముల సురేందర్ లు రాయదుర్గం, కొత్తూరు, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ల లో ఫిర్యాదు చేసిన అధికారులు కేసు నమోదు చేయలేదని చెప్పారు. ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్న ఇతనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతని వెంచర్లన్నీ రద్దుచేసి అక్రమ సొమ్మును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పన్నుల విభాగ అధికారులు, ప్రభుత్వం ఇతని మోసాలను అరికట్టకుంటే భవిష్యత్తులో వందల మంది మోసపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఫలక్ నూమాలోని జంగంమెంట్ లో డ్రై డే కార్యక్రమం

## మలేరియా...డెంగ్యూ వ్యాధులపై అవగాహన



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని ఫలక్ నూమా పరిధిలోని జంగంమెంట్ లో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ ఎంసీ సర్కిల్ 10 డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రై డే కార్యక్రమంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులపై ఎలా అప్రమత్తంగా ఉండాలో విద్యార్థులకు, స్థానికులకు, బస్తీవాసులకు తెలియజేశారు. వర్షాకాలం వస్తున్నందున్న తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరీ ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలో కూడా వారు ప్రజలకు సూచించారు.

# గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి రెండు బోనాల హుండీ లేక్కింపులో రూ.2,91,940లు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోల్కొండలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి హుండీ లేక్కింపు శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులుకల్సి లేక్కించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొదటి బోనంంకు,రెండో బోనంకు భక్తులు హుండీలో సమర్పించిన డబ్బులను లేక్కించగా, మొత్తం రూ.2,91,940లు వచ్చాయని దేవాదాయ శాఖ ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఆలయ ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ కాంత అరవింద్ మహేష్కుమార్లు తెలిపారు. ఈ హుండీ లేక్కింపు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చంటిబాబు,శ్రీకాంత్,సంతోష్గౌడ్,రేణుక ,గోల్కొండ జగదాంబిక మహంకాళి ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ సంఘం అధ్యక్షులు సాయిబాబా చారి,సురేష్ చారి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆప్ విద్యార్థి నాయకుడు మాలోతు సురేష్ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ ను అరెస్టు చేసి, చితకబాది సెల్ పోన్ లాక్కున్న సంఘటన పై న్యాయ విచారణ జరిపించాలని ఆప్ పార్టీ రాష్ట్ర నేతలుడిమాండ్ చేశారు. ఈ ఘటనలో న్యాయాన్ని కోరుతూ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రా రాములు గౌడ్, మహమ్మద్ మాజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, యువజన నాయకులు పవార్ , సంతోష్, దివ్యంగ అద్యక్షులు దర్శనం రమేశ్, శివాజి తదితరులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తొర్రూరు సిఐ ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ ను అరెస్టు చేసి, చితకబాది సెల్ పోన్ లాక్కున్న విషయం తెలిసిన తాము సీఐ కు ఫోన్ చేసి మాట్లాడి తే అటు వంటి దేమీ జరుగ లేదని చెప్పారన్నారు. కానీ అనంతరం తమ పరిశీలనలో సురేష్ ను కొట్టడం, ఫోన్ లాక్కోవడం జరిగినట్లు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ ఘటన పై న్యాయ విచారణ జరిపించి విద్యార్థి నాయకునికి అండగా నిలవాలని డిజిపి కి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. తమ ఫిర్యాదుకు స్పందించిన డిజిపి ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృూఎతం కాకుండా చూస్తానని రమేష్ కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు అన్నారు.

మొహమ్మద్ క్యాప్ మార్ట్ లో,,,

# అమర్నాథ్ యాత్రికులకు ప్రత్యేక దుస్తులు

## పేద, మధ్య తరగతికి కూడా సరసమైన ధరల్లో చలి దుస్తులు





చార్మినార్, మేజర్ న్యూస్: సీజనల్ వారీగా దుస్తులను ఉన్నత వర్గాలతోపాటు పేద, మధ్య తరగతి ఇలా అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరల్లో నాణ్యమైన వస్తువులు అందించడం మొహమ్మద్ క్యాప్ మార్ట్ ప్రత్యేకత. హైదరాబాద్ పాతబస్తీలోని మదీనా సెంటర్ లో నున్న మహమ్మద్ క్యాప్ మార్ట్ తాజాగా అమర్నాథ్ యాత్ర కు వెల్లే భక్తులకు అక్కడి చలిని తట్టుకొనే విధంగా ప్రత్యేక దస్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ విషయాన్ని మొహమ్మద్ క్యాప్ మార్ట్ యజమాని మహమ్మద్ ఇలియాస్ బుఖారీ వెల్లడించారు. నూట ఇరువై సంవత్సరాలు చరిత్ర గల మొహమ్మద్ క్యాప్ మార్ట్ లో అమర్నాథ్ యాత్రికులకు, పేద, మధ్య తరగతి వారు సైతం కొనుగోలు చేసే ధరలలో ఈ దుస్తులు అందుబాటులో ఉన్నాయని మహహ్మద్ ఇలియాస్ బుఖారీ తెలిపారు. అమర్నాథ్ యాత్రలో అవసరమయ్యే లేథర్ జాకెట్, రెయిన్ కోర్ట్, వింటర్ క్యాప్, ట్రావెల్ బ్యాగ్, ఉల్లన్ సాక్స్, హ్యాండ్ గ్లోవ్స్, గొడుగుతోపాటు రెయిన్ క్యాప్ లతో యాత్ర కు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా అవసరమయ్యే అన్ని వస్తువులు తమ వద్ద అందుబాటులోనున్నాయని ఆయన తెలిపారు.

# హాకింపేట్లో విద్యుత్ బిల్లింగ్–ఎఫ్.ఓ.సి. కౌంటర్ కార్యాలయాన్ని ప్రారంభించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః హాకింపేట్లో విద్యుత్ బిల్లింగ్–ఎఫ్.ఓ.సి. కౌంటర్ కార్యాలయాన్ని శుక్రవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లును చెంతలోనే చెల్లించేందుకు,విద్యుత్ సమస్యల పరిష్కారంకోసం ఎఫ్.ఓ.సి.కౌంటర్వల్ల,వినియోగ దారులు,బస్తీవాసులకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నసీరుద్దీన్,ట్రాన్స్కో డి.ఈ. శ్యామ్సుందర్రెడ్డి,ఏ. ఈ.యూసుఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ఓల్టా యాప్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోండి

▶▶ కమీషన్ లేకుండా సేవలందించనున్న 'ఓల్టా యాప్' ▶▶ డ్రైవర్లకు, ప్రయాణికులకు లాభదాయకం ▶▶ ఓల్టా సిఈఓ రాజా విక్రం, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: కార్పొరేట్ రైడింగ్ యాప్ లు ఒక వైపు ప్రయాణికులకు చార్జీల మోత మోగిస్తూ మరోవైపు డ్రైవర్ల శ్రమను దోచుకుంటున్న నేపథ్యంలో దేశంలోనే మొదటి సారిగా 'ఓల్టా యాప్' ఆటో డ్రైవర్లకు శ్రమకు తగిన ఫలితాన్ని అందిస్తున్నదని ఓల్టా యాప్ చీఫ్ ఎగ్జికూటివ్ ఆఫీసర్ రాజా విక్రం చెప్పారు. ఓల్టా యాప్ ఆటో డ్రైవర్ల నుంచి ఎలాంటి కమీషన్, ఫ్లాట్ ఫామ్ చార్జీలు తీసుకోబోదని, రైడింగ్ లకు వచ్చే మొత్తం డబ్బులను డ్రైవర్లకే చెల్లిస్తుందని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన శశికాంత్ కనపర్తి ప్రారంభించిన 'ఓల్టా యాప్'పై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో శుక్రవారం ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ఓల్టా సిఈఓ రాజా విక్రం, మేనేజర్ ఉదయ్ భాస్కర్, మార్కెటింగ్ మేనేజర్ సాయిరామ్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి యాప్ గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు వ్యక్తం చేసిన పలు అనుమానాలను వారు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సిఈఓ రాజా విక్రం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు చేసే శ్రమకు తగిన డబ్బులను పూర్తిగా వారికే అందించాలనే లక్ష్యంతో ఓల్టా యాప్ తీసుకోచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఈ యాప్ లో ఇప్పటివరకు 40 వేల మంది డ్రైవర్లు రిజిస్ట్రేషన్ చేసుకోగా ప్రతి రోజు 36 వేల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని, 24 గంటల కస్టమర్ కేర్ సపోర్ట్ ను, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సహాయం కోసం 'ఎస్ ఓ ఎస్' విధానాన్ని ఓల్టా సంస్థ కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కార్పొరేట్ రైడింగ్ యాప్ ల వల్ల డ్రైవర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ మెరుగైన ఓల్టా యాప్ ను తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు. డ్రైవర్లు ఆటోలు నడిపినప్పుడు రైడ్ వస్తేనే రోజుకు నామమాత్రంగా రూ.25 ల నిర్వహణ ఖర్చును తీసుకుంటామని తెలిపారు. ఇతర కార్పొరేట్ రైడింగ్ యాప్ ల కంటే ఓల్టా యాప్ లో ప్రయాణికులు తక్కువ చార్జీలకే రవాణా సదుపాయాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రయాణికులకు కూడా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఒకే విధమైన చార్జీలను అందిస్తున్నామని, పీక్ అవర్స్ తదితర అదనపు చార్జీలు ఏమీ ఉండవని విక్రం స్పష్టం చేశారు. యూనియన్ నేత బి.వెంకటేశం మాట్లాడుతూ.. కార్పొరేట్ రైడింగ్ యాప్ లు కమీషన్లు, ఫ్లాట్ ఫామ్ చార్జీలు తదితర పేర్లతో కష్టపడి పనిచేసే ఆటో డ్రైవర్లను దోపిడీ చేస్తున్నాయన్నారు. ఎలాంటి కమీషన్ లేకుండా ఒక సామాజిక సేవా దృక్పథంతో తీసుకువచ్చిన ఓల్టా యాప్ వల్ల ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా లాభం జరుగుతుందన్నారు. చివరగా వోల్టా యాప్ గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొమురెల్లి బాబు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, సీనియర్ నాయకులు ఎ.భిక్షపతియాదవ్, ఎఐటియుసి నగర నాయకులు సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బలాల



హైదరాబాద్ మేజర్ న్యూస్:బోనాల పండుగ సందర్భంగా సందర్భంగా మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాలకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల మరియు ఎండోమెంట్ అధికారులతో ఆలయ కమిటీ నిర్వాహకులకు చెక్కులను అందజేశారు. బొగ్గులకుంట లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 96 అమ్మవారి ఆలయాలకు ఎమ్మెల్యే బలాల రూ.4కోట్ల విలువ గలా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మలక్ పేట నియోజక వర్గ ప్రజలంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటాలి : బాధ్యత చేపట్టాలి

▶▶ పర్యావరణ పరిరక్షణకు చెట్లే కీలకం ▶▶ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చెట్లు పెంచడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 1 లో అర్బన్ బయోడైవర్సరీ వారి ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. చైర్మన్ మల్లారెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా హరితమయం చేయాలనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అర్బన్ బయోడైవర్సిటీ చంద్రశేఖర రావు , సత్యనారాయణ ,డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్ ,గణేష్ ,గోపి , రాష్ట్ర నాయకులు వేదరి యోగేశ్వర్ రెడ్డి ,ఇంద్రప్రస్థ కాలనీ ఫేస్ 1 ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి యాదగిరి రెడ్డి ,హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు దిండి శశిధర్ రెడ్డి ,వెంకట్రాంరెడ్డి ,జైపాల్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కిరణ్ ,మంజులా రెడ్డి ,శివ, బద్రి ,అస్లాం ,షాకీర్ ,నరసింహ ,శీను నాయక్ ,సతీష్ గౌడ్, శేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి , మమతా, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో కచ్చితంగా తెలంగాణలో కాషాయం జెండా ఎగురవేస్తాం



హైదరాబాద్ మేజర్ న్యూస్ :పార్లమెంట్ .అసెంబ్లీ ఎన్నికల్లో పాతబస్తీలో రాజకీయాలకు అతీతంగా బీజేపీకి ఓటర్లు ఆదరించి మంచి జోష్ ను తీసుకువచ్చారని బీజేపీ భాగ్యనగర్ జిల్లాఅధికార ప్రతినిధి వీరేందర్ బాబు యాదవ్ అన్నారు. వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్లో బిజెపి ఆధ్వర్యంలో యాకత్ పుర నియోజకవర్గ ఓటరు అభినందన సభ నిర్వహించారు.శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 36 శాతం ఓట్లు సాధించి బీజేపీ సత్తా చాటిందని చెప్పారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 సీట్లలో గెలిచి తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సభలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ. మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్.నియోజకవర్గ కన్వీనర్ బండ వెంకట్ రెడ్డి,విష్ణు నగర్ కాలనీ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్,సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ,కార్మిక సంఘాల నేతలు,యువకులు.పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీ కాంత్ గౌడ్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్



నల్లకుంట, మేజర్ న్యూస్: బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతి శ్రీ కాంత్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగోని శ్రీధర్ గౌడ్ శ్రీ కాంత్ గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన, వెనుక బడిన వర్గాల వారికి చేయూతగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.నూతి శ్రీకాంత్ గౌడ్ ను బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు శ్రీధర్ గౌడ్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,




అభిమానులు పాల్గొన్నారు.

## ఐకాన్ ఆఫ్ తెలంగాణ 'రాగరంజని'...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రాగాఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ 'రాగరంజని' (భరతనాట్య నృత్యగురువు)89వ అవార్డును కళానిలయం సంస్థ ( డైరెక్టర్ ఏ.సురేందర్.పుష్పలత )నుండి అందుకున్నారు.ఈ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరిగింది.సమాజసేవకుడు కే.లక్ష్మీనారాయణ, చందు ఆంజనేయులు రిటైర్డ్ ప్రిన్సిపాల్, డా.సీహెచ్.భద్రీనాథ్(సినీనిర్మాత),కొండపాక కృష్ణమాచార్య(బ్రాహ్మణ సమాఖ్య), కేవీబీ విశ్వనాథరాయలు (సమాజసేవకుడు) -అతిథులుగా హాజరయ్యారు. వివిధ సాంస్కృతిక సంస్థల నుండి 100పురస్కారాలను అందుకోవలనేదే తన ఆశయమని రాగరంజని పేర్కొన్నారు.

# 3వ ప్రతిష్టాత్మక ప్రాపర్టీ షోలను నిర్వహించనున్న క్రెడాయ్




హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అత్యున్నత సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) త్వరలో నిర్వహించబోయే క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో విశేషాలను,సంస్థ ప్రతినిధులు శుక్రవారం హైదరాబాద్ లోని ఐటీసీ కాకతీయలో హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.అభివృాఎద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్తో హైదరాబాద్ను అవకాశాల పరంగా అంతర్జాతీయ నగరంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. భవిష్యత్ మౌలిక సదుపాయాలు,అనుకూలమైన వ్యాపార వాతావరణం,పెట్టుబడులను ఆకర్షించడంపై దృాఎష్టి సారించిన స్థిరమైన పాలన, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతిభావంతులైన శ్రామికశక్తిని కలిగి ఉన్న ఒక నిజమైన ప్రపంచ నగరంగా హైదరాబాద్ నిలుస్తుందని క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్, పెట్టుబడి దారులు ప్రతిభను ఆకర్షించే అంశాలే ఈ నగరం యొక్క ఈ విశేషమైన లక్షణాలు.నైట్ ఫ్రాంక్ ఇండియా-సిఐఐ నివేదిక (2024)ద్వారా ప్రపంచం లో 4వ అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న నగరంగా గుర్తింపు పొందేందుకు తోడ్పడ్డాయన్నారు.ప్రపంచ బ్యాంక్ గ్రూప్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ (2020) ప్రకారం ఆర్థిక అవకాశాల కోసం ఒక ప్రధాన గమ్యస్థానంగా గుర్తింపు పొందింది. గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్ట్ (2022) ప్రకారం టాప్ 10 గ్లోబల్ ఎకోసిస్టమ్లలో హైదరాబాద్ కూడా ఉంది. మెర్సర్స్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే (2023) ప్రకారం, భారతదేశంలో నివసించడానికి బెస్ట్ సిటీగా హైదరాబాద్ యొక్క ఆకర్షణ మరింతగా ఈ ప్రశంసలు హైలైట్ చేస్తున్నాయి, అద్భుతమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను ఇది వెల్లడించింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్ట్ (2023) ప్రకారం అత్యంత నివాస యోగ్యమైన నగరంగా భారతదేశంలో అత్యంత సురక్షితమైన నగరాలలో ఒకటిగా స్థిరంగా ర్యాంక్ పొందుతుంది, అన్ని రకాల అవకాశాలకు కేంద్ర బిందువు, అనువైన ప్రదేశంగా మారిందని తెలిపారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఎన్నికల వంటి పెద్ద అంతరాయం కలిగించే సంఘటనలను తట్టుకునేలా ఉన్న హైదరాబాద్లో బలమైనది రియల్ ఎస్టేట్ మార్కెట్ అని ఆయన నొక్కిచెప్పారు. డిసెంబరు 2023,జూన్ 2024 మధ్య మెట్రో పాలిటన్ పరిధి లో ఆస్తి రిజిస్ట్రేషన్లలో 12.5% పెరుగుదల ఉన్నట్లు ఇటీవలి డేటా సూచిస్తుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ)పరిమితుల్లో 2.18 లక్షల రిజిస్ట్రేషన్ లు జరిగాయి,గత ఏడాది ఇదేసమయ వ్యవధిలో 1.94 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. సిబిఆర్ఈ నివేదిక (2024) ప్రకారం భారతదేశం లో విలాసవంతమైన గృాఎహాల కోసం మొదటి మూడు మార్కెట్లలో హైదరాబాద్ కూడా ఒకటి గా నిలిచింది.అదనంగా,ఓపెన్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు స్వల్పంగా 7% పెరిగాయి. పెట్టుబడి దారులు, గృాఎహ కొనుగోలుదారులు హైదరాబాద్లోఅభివృాఎద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్ను అన్వేషించాల్సిందిగా ప్రోత్సహించబడుతున్నారు. పట్టణాభివృాఎద్ధిని రూపొందించడంలో 25 ఏళ్లకు పైగా గొప్ప అనుభవంతో, క్రెడాయ్ విశ్వసనీయత ను హైదరాబాద్ అంతటా విభిన్న శ్రేణి నివాస వాణిజ్య ప్రాపర్టీలనుప్రదర్శిస్తూ ఒకే చోట బిల్డర్లు డెవలపర్ల అతిపెద్ద సమావేశంగా ఈ ప్రదర్శన నిర్వహించబడనుంది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024 యొక్క ప్రీమియర్ రియల్ ఎస్టేట్, ప్రాపర్టీ ఈవెంట్గా నిలుస్తుంది. సంభావ్య గృాఎహ కొనుగోలుదారులకు వారి నిర్దిష్ట అవసరాలు,లొకేషన్ ప్రాధాన్యతలు బడ్జెట్కు అనుగుణంగా వారి కలల గృాఎహాలను కనుగొనే అవకాశాన్ని అందిస్తుంది. ప్రముఖ డెవలపర్లు బిల్డర్లతో ప్రత్యక్ష చర్చల కోసం ఒక ప్రత్యేక వేదికగా ఈ సమావేశం ఉపయోగపడుతుంది .హాజరైన వారికి అత్యుత్తమ గృాఎహాలు ప్రత్యేకమైన డీల్లను ఒకే చోట అన్వేషించే అవకాశాన్ని అందిస్తుంది. ఈ ప్రాపర్టీ షో ప్రత్యేకంగా క్రెడాయ్ సభ్య డెవలపర్ల నుండి రెరా ఆమోదిత ప్రాజెక్ట్ లను ప్రదర్శిస్తుందని,కొనుగోలుదారులకు పారదర్శకత విశ్వస నీయతను నిర్ధారిస్తుంది. సందర్శకులు నగర డైనమిక్ ల్యాండ్స్కేప్లో అపార్ట్మెంట్ కాంప్లెక్స్లు,విల్లాలు,ప్లాట్లు వాణిజ్య స్థలాల యొక్క విస్తృాఎత శ్రేణిని అన్వేషించవచ్చు అన్నారు.స్థిరమైన రియల్ ఎస్టేట్ అభివృాఎద్ధిలో హైదరా బాద్ను అగ్రగామిగా చూపుతుందని, క్రమ బద్ధమైన స్థిరమైన వృాఎద్ధిని కలిగి ఉన్న హైదరాబాద్ యొక్క అసమానమైన జీవన నాణ్యతను క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. జైదీప్ రెడ్డి చెప్పారు.ఈ అనుకూల తరుణంలో హైదరాబాద్ అంతటా రియల్ ఎస్టేట్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టాలని సంభావ్య పెట్టుబడి దారులను ప్రోత్సహి స్తున్నాము .ప్రస్తుత స్థిరత్వం వృాఎద్ధి అనిశ్చిత ప్రపంచ వాతావరణంలో సంభావ్య సంక్షోభాలు ఉత్పన్నమయ్యే ముందు పెట్టుబడుల ను సురక్షితంగా ఉంచడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ బి జగన్నాథరావు పాల్గొన్నారు.

★ఆగస్ట్ 2-4 వరకు , హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్,
★ఆగస్టు 9-11 వరకు శ్రీ కన్వెన్షన్స్ కొంపల్లి,
★ఆగస్టు 23-25 వరకు ల్యాండ్ నాగోల్ మెట్రో స్టేషన్లో ఇవి జరుగనున్నాట్లు వెల్లడించారు. గృాఎహ కొనుగోలుదారులు రియల్ ఎస్టేట్ ఔత్సాహికులు క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ప్రదర్శించబడే అసాధారణమైన ఆస్తులను అన్వేషించడానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. రియల్ ఎస్టేట్ పరిశ్రమలో మార్గదర్శక శక్తిగా క్రెడాయ్ హైదరాబాద్ ను నిర్వచించే నాణ్యత ఆవిష్కరణలను ప్రత్యక్షంగా చూడవచ్చు అని తెలిపారు.

## కవి,సినీదర్శకుడు డాక్టర్ టీవీ భాస్కరాచార్య ఇకలేరు...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డాక్టర్ టీవీ భాస్క రాచార్య (వనస్థలిపురం, 80యేళ్ళు వయస్సు).కవి రచయిత, విమర్శకుడు. పరిశోధకుడు, నటుడు, సినీ దర్శకుడు.. బహుముఖ ప్రజ్ఞా శాలి.11న గురువారం డా.టీవీ భాస్కరాచార్య పరమ పదించారు .పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం నుండి కీర్తిపురస్కారాన్ని కూడా అందుకున్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం మాసపత్రిక ప్రణవ వేది-కి ఆయన సంపాదకమండలి సభ్యునిగా ఉన్నారు. విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి ఆచార్య టి.గౌరీశంకర ప్రధాన సంచాలకులు కొన్యాల శివానందం, రవ్వలకొండ అధ్యక్షప్రధానకార్యదర్శులు టి.ప్రభాకరాచారి, ప్రధానకార్యదర్శి మంగళాపురపు వెంకటరమణ, కామన్డయాస్ అధ్యక్షప్రధానకార్యద ర్శులు తంగెళ్ళపల్లి కనకాచారి, రమాదేవి ప్రముఖ రచయిత్రి జ్వలిత, ,విశ్వకర్మనేతలు చామర్తి వాణీశ్వరశాస్త్రి,వాచస్పతి, ;సనాతన సాహిత్యపీఠం అధ్యక్షులు బాణాల మల్లికార్జునరావు, పుష్పగిరి విశ్వకర్మ నాలెడ్జ్సెంటర్, ఎరుక సాహితీసంస్థ దాసోజు క్రిష్ణమాచారి ,లలిత, ఆధునిక రంగస్థల మార్గదర్శకుడు దెంచనాల శ్రీనివాస్, విశ్వకర్మ నేత కుందారం గణేషాచారి,కపిలవాయి అశోక్బాబు తదతరులు టీవీభాస్కరాచార్య మృతికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. భాస్కరాచార్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. భాస్కరచార్య బహుముఖ ప్రజ్ఞతో కళారంగం,సాహితీరంగంలో తనదైన ముద్రవేసాడని కీర్తించారు.

## ఆల్వాల్ సర్కిల్ 134, డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ విజయ శాంతి



ఆల్వాలమేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134 ఆల్వాల్ డివిజన్ లోని పజాబ్ కామ్యూనిటీ హాల్ దగ్గర ,పరిసర ప్రాంతాల లోశుక్రవారం కాలనీ వాదులతో కలసి స్థానిక కార్పొరేటర్ చింతల విజయ శాంతి శుక్రవారం పర్యటించారు. కాలనీలో నెలకొన్న మురుగునిటీ పారుదల వ్యవస్థను పరిశీలించి, వ్యర్థ భావన ప్రాంగాణంలో భవాని నిర్మాణ సామాగ్రీ కుప్పలను ,చెత్త చెదారాన్ని తొలగించాలని జిహెచ్ఎంసి ఆమె కార్మికులకు తెలియపరిచారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అవగాహన ,సూచనలు ఇచ్చారు. కాలనీలలో ప్రతి సమస్యను పరిష్కరించి ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. మున్సిపల్ అధికారులు రంజిత్ రెడ్డి, ఇస్త్రారి , సి వరేజ్, జలమండలి అధికారి శేఖర్ ,ఏ ఎస్ ఎఫ్ లు భాస్కర్, వెంకటేష్, బి.ఆర్.ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్ ,ప్రవీణ్ , రహమత్ ఖాన్, ఆరిఫ్ ఖాన్, పోచయ్య, భాటియా తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద పట్టుబడ్డ 55 మంది డ్రంక్ డ్రైవర్లకు జైలు శిక్ష విధించిన కోర్టు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమీషనర్ విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో నగర ట్రాఫిక్ పోలీసులు డ్రంకర్లమీద కొరఢా ఝుళిపిస్తున్నారు. రాత్రిపూట రోడ్లమీద తప్పతాగి డ్రైవింగ్ చేస్తున్న వాహనాలపై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ను నిర్వహించి,డ్రంకర్ల భరతం పడుతున్నారు. జూలై,1వ తేదినుంచి 10వ తేదివరకు ఏకంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రైవ్లో 1,614 ద్విచక్రవాహనాలు తాగి వాహనాలను నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుపడ్డారు. ఇందులో 992 మందిమీద అంతకుముందే వీరిమీద ఛార్జిషీట్ను నమోదు అయిన,పలు కోర్టులో వీరిమీద కేసులు నమోదు అయి ఉన్నాయి. ఈనెలలో కేవలం 10 రోజుల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్లో ఏకంగా 55 డ్రంక్ డ్రైవర్లమీద కోర్టు ఒక రోజునుంచి 15 రోజుల వ్యవధిలో శిక్ష విధించింది. ఇందులో 8గురికి సంబంధించి ఆరు నెలలు,నాలుగు నెలలు,రెండు నెలల వ్యవధిలో డ్రైవింగ్ లైసెన్స్ను రద్దుచేసి, వీరందరిమీద రూ.21,36,000ల జరిమానాను విధించడం జరిగిందని నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద వాహనాదారులు పట్టుబడితే,రూ.10వేల జరిమానా,ఆరు నెలలపాటు జైలు శిక్ష పడుతుందని ఆయన హెచ్చరించారు. వాహనాలు మర్చిపోయికూడ తప్పతాగి,డ్రైవింగ్ చేయకుండా ఉండాలని,లేనిచో,మోటార్ వాహనం యాక్టు సెక్షన్ 185 కింద అందుకు తగిన శిక్షకు పాత్రులుఅవుతారని ఆయన హెచ్చరించారు.

## అంతర్ రాష్ట్ర డ్రగ్స్ను సరఫరా చేస్తున్న నిందితుడిని పట్టుకున్న టాస్క్ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః డ్రగ్స్ను సరఫరా చేస్తున్న ఓ అంతర్ రాష్ట్ర నిందితుడిని నగర టాస్క్ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు, మారెడి పల్లి పోలీసులుకల్సి సంయుక్తంగా ఓ ఘరానా నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు రూ.4,22,500 విలువగల 825 గ్రామ్ల హాష్ ఆయిల్,వీడ్ ఆయిల్,సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... నిజామాబాద్ నేవిపేట్కు చెందిన దూసరి నవీన్ గౌడ్ (32),గతంలో అల్ప్రాజోమ్ను సరఫరా చేస్తూ అబ్కారీ పోలీసుల చేతికిచిక్కి అరెస్టుఅయి జైలు పాలుఅయ్యాడన్నారు. జైలునుంచి వచ్చిన తర్వాతకూడ ఇతని ప్రవర్తలో ఏమాత్రం మార్పు రాకపోవడంతో,విశాఖపట్నంలోని అరుకులో నివసిస్తున్న వంతల యేసయ్య అనే వ్యక్తితో స్నేహం పెంచుకుని,అతనివద్దనుంచి డ్రై గాంజా,హ్యాష్ ఆయిల్ను తక్కువ ధరకు కొనుగోలుచేసి,నగరంలో కాలేజీ,యూనివర్సిటీ విద్యార్థులకు,అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంలో, మారెడ్పల్లి పోలీసుల సహకారంతో నిందితుడిని పట్టుకున్న అతనివద్ద నుంచి సుమారు 4,22,500 విలువైన వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. బాలస్వామి, బి ఆజీత్ సింగ్, ఎస్.ఐ. ఎన్. వెంకటేష్, ఎం.లక్ష్మినారాయణ,మారెడ్పల్లి పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా..'కురుగంటి కళాక్షేత్రం' 27వ వార్షికోత్సవం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః కురుగంటి కళాక్షేత్రం(డైరెక్టర్ , గురువు కురుగంటి రాధిక) ఆధ్వర్యంలో సంస్థ 27 వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ హాజరయ్యారు.కళాక్షేత్రం బాలలు 50మంది తమ నాట్యప్రదర్శనతో అబ్బురపరిచారు. డాక్టర్ కుందనిక, రిషిత,శ్రేయ,శ్రేయ,ప్రియాంక ,అభినయ తదితరులు ఈ సందర్భంగా ప్రదర్శించిన నృత్యరూపకంలో తమ ప్రతిభను చాటారు. కంచెర్లనరేశ్, లంక లక్ష్మీనారాయణ, ఇందిరా హేమ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. డా.అశోక్సూర్య, డా.సుమ, ఆర్వీరమణ, గోవిందాచార్యలకు 'రత్న' పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

## డిజిపి.డా.జితేందర్ను మర్యాద పూర్వకంగాకల్సి అభినందనలు తెలియజేసిన నగర పోలీస్ కమీషనర్ కె. శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నూతన డి.జి.పి.గా డా. జితేందర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి డి.జి.పి. కార్యాలయానికివెళ్ళి మర్యాద పూర్వకంగా డి.జి.పి.గారినికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ప్రజా అవసారాల అనుగుణంగా చంపాపేట్ అభివృద్ధి పనులు ప్రణాళిక బద్దంగా చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు.

చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘట్ ఓల్డ్ విలేజ్, శుభోదయం కాలనీ నందు మున్సిపల్ ఇంజనీరింగ్ కాలనీలలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించి డివిజన్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘట్ భగత్ సింగ్ యువజన సంఘం నుండి శ్రీ సరస్వతి హై స్కూల్ మీదుగా కర్మాంఘాట్ వైయస్సార్ స్టాచు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు. చంపాపేట్ ప్రధాన రహదారి జామా మసీదు నుండి మోడల్ మార్కెట్ మీదుగా చంపాపేట్ చౌరస్తా వారికి స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు.మైత్రి పురం కాలనీ, క్రాంతి నాగర్ కాలనీ, చంపాపేట్ రాజీ రెడ్డి నాగర్ కాలనీ, ఎస్బిఐ కాలనీ వాసులు వర్షం పడ్డప్పుడల్లా నీరు నిలిచి రవాణా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఇందు కోసం స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ నిర్మాణ పనులు చేపడితే వర్షపు నీటి నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని అధికారులకు సూచించారు.స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలి అని కోరారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు ఆగకుండా క్యాచ్ పిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు ఎస్.ఈ అశోక్ రెడ్డి, ఈ.ఈ కార్తీక్, డి.ఈ రఫీ, ఏ.ఈ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు సుంకరి రమేష్ గౌడ్, లింగాల దశరథ్ గౌడ్, వేణు గౌడ్, బసంత్, బస్తీ వాసులు కోయిలకొండ సునీల్, హనుమంత్ రెడ్డి, శ్రీశైలం, నరేష్, సుధీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఊబకాయంతో జాగ్రత్తగా ఉండాలి

**- మెనోపాజ్ దశలో బరువు పెరుగుదల**

**- డాక్టర్ హారిక బోనం, అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఊబకాయంతో జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) కన్సల్టెంట్ ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్, ల్యాప్ సర్జన్ డాక్టర్ హారిక బోనం తెలిపారు. మెనోపాజ్ దశలో బరువు పెరుగుదల సహజ మన్నారు. ఊబకాయం ఇప్పుడు ప్రపంచ మహమ్మారి అన్నారు. లాన్సెట్ ప్రకారం.. గత ఐదు దశాబ్దాలలో ఊబకాయం ప్రాబల్యం మూడు రెట్లు పెరిగిందన్నారు. మధ్య, తక్కువ ఆదాయ దేశాలతో సహా అన్ని దేశాలలో ఈ సంఖ్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఎన్టీపీ ఎస్ సీఎస్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 13-15 శాతం మంది పెద్దలు ఊబకాయంతో ఉన్నారన్నారు. వీరిలో 40 శాతం మంది మహిళలు ఉన్నారని తెలిపారు. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) అనేది కిలోగ్రాముల (లేదా పౌండ్ల)లో ఒక వ్యక్తి బరువును మీటర్లలో (లేదా అడుగులు) ఎత్తు చతురస్రంతో భాగించబడుతుందన్నారు. సీడీసీ బీఎంఐ ప్రకారం 18.5 నుంచి 23 మధ్య ఆరోగ్యకరమని, 23 నుంచి 30 మధ్య అధిక బరువు అని, 30 ఊబకాయం అని తెలిపారు. శరీరం, మనసు, బుద్ధి, బాడీ మాస్ ఇండెక్స్ పర్ఫెక్ట్ అయితే, మీరు కనిపించని వాటిని జయించడానికి సిద్ధంగా ఉన్నట్టు అన్నారు.

మెనోపాజ్, పెరిమెనోపాజ్ అంటే ఏమిటో ముందు తెలియాలన్నారు. ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పీరియడ్స్ లేకపోవడాన్ని మెనోపాజ్ అంటారన్నారు. ఇది సాధారణంగా 45 నుంచి 55 ఏళ్ల మధ్య జరుగుతుందని తెలిపారు. అండాశయాలు పని చేయడం ఆగిపోవడం వల్ల ఇది సహజంగా జరగవచ్చున్నారు. అండాశయాలు, గర్భాశయం, కీమోథెరపీని తొలగించడానికి ఒక శస్త్రచికిత్స జరుగుతుందన్నారు. మెనోపాజ్ లక్షణాలు ప్రారంభమైనా.. పీరియడ్స్ ఆగకపోవడాన్ని పెరిమెనోపాజ్ అంటారన్నారు. ఈ లక్షణాలు నెలలు లేదా సంవత్సరాల పాటు ఉండవచ్చని తెలిపారు.మెనోపాజ్ లక్షణాలు ప్రధానంగా ఈస్ట్రోజెన్ హార్మోన్ లోపం కారణంగా ఉంటాయన్నారు. అవి ఆందోళన, మూడ్ స్వింగ్స్, హాట్ ఫ్లష్‌లు, యోని పొడి బారటం, మూత్ర లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలు జీవన నాణ్యత, శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. మెనోపాజ్ అనేది బరువు పెరుగుట వైపు మొగ్గు చూపే కీలకమైన కాలమన్నారు. బహుశా కొవ్వు నిల్వ పంపిణీలో కీలక పాత్ర పోషిస్తున్న ఈస్ట్రోజెన్ హార్మోన్ తగ్గడం వల్ల కావచ్చున్నారు. ఈస్ట్రోజెన్ లోపం అనేది అన్ని రుతుక్రమాలు ఆగిన లక్షణాలకు కారణమన్నారు. ప్రతికూల హృదయనాళ మార్పులు, మానసిక రుగ్మతలు, బోలు ఎముకల వ్యాధి (ఎముక బలహీనపడటం) వంటి ఇతర వ్యవస్థలపై దీర్ఘకాలిక ప్రభావాలను కలిగిస్తుందని తెలిపారు. ఊబకాయం కారణంగా ఇవన్నీ అధ్వాన్నంగా మారవచ్చున్నారు. దీనికి సాక్ష్యంగా రుతుక్రమం ఆగిన లక్షణాలు, బీఎంఐ, పట్టణాలలో జీవనశైలి, పెరిగిన ఒత్తిడి కారణం అన్నారు.

రుతుక్రమం ఆగిన లక్షణాలకు చికిత్స చేసే ఓరల్ హార్మోన్ల రీప్లేస్‌మెంట్ థెరపీకి అధిక, అంతకంటే ఎక్కువ ఊబకాయం వ్యతిరేక సూచనలలో ఒకటన్నారు. తద్వారా జీవనశైలి మార్పులు, హార్మోన్ల రహిత నివారణలకు చికిత్స ఎంపికలను పరిమితం చేస్తుందన్నారు. బరువు తగ్గడం వల్ల కచ్చితంగా మూత్ర సమస్యలు, బోలు ఎముకల వ్యాధి తదితర లక్షణాల తీవ్రతను తగ్గిస్తుందని తెలిపారు. కొన్ని ముఖ్యమైన జీవనశైలి మార్పులు ఉన్నాయన్నారు. ఇవి పెరిమెనోపాసల్ కాలంలో మహిళలకు లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవాలని, క్రమం తప్పకుండా నిద్రపోవాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. పాలు లేదా పెరుగు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు, సప్లిమెంట్లు తీసుకోవాలన్నారు. విటమిన్ డీ సప్లిమెంట్స్ తీసుకోవాలన్నారు. యోగా, ధ్యానం పాటించాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల లక్షణాలు తగ్గుతాయన్నారు. జీవన నాణ్యత మెరుగు పడుతుందన్నారు.మూడ్ స్వింగ్స్, తక్కువ మూడ్, యాంగ్జయిటీ ఉన్న మహిళలు కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ అనే ఒక రకమైన టాకింగ్ థెరపీ నుంచి ప్రయోజనం పొందుతారన్నారు. ఉండే స్థలాన్ని చల్లగా ఉంచాలన్నారు. తేలికపాటి బట్టలు ధరించడం, కూల్ షవర్, చల్లని ద్రవాలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తగ్గించాలన్నారు. వేడి పానీయాలు, కెఫిన్, పొగ, ఆల్కహాల్, స్పైసీ ఫుడ్‌లను నివారించాలన్నారు. బాధాకరమైన సంభోగానికి దారితీసే యోని పొడిబారడం, మూత్ర నాళం, యోని ఇన్ఫెక్షన్‌లను యోని లూబ్రికెంట్లు, మాయిశ్చరైజర్‌ల వాడకంతో పరిష్కరించవచ్చని తెలిపారు. ఈ జీవనశైలి మార్పులలో ఏదీ సహాయం చేయకపోతే.. తదుపరి ఎంపికలు నాన్-హార్మోనల్ రెమెడీస్ లేదా హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీగా ఉంటాయన్నారు. వీటిని గైనకాలజిస్ట్‌తో సంప్రదించి ప్రయోజనాలు, రిస్క్‌లను పరిశీలించి ప్రారంభించాలని తెలిపారు. 'ఈస్ట్రోజెన్ ముఖ్యమైనది. మీకు ఎంత ఎక్కువ తెలిస్తే, అంత భయం తక్కువ' అన్నారు.

# పారిశ్రామిక, వాణిజ్య రంగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ని భద్రపరచాలి

**- సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనలను నిరోధించడానికి కీలక చర్యలు - సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మనీష్ కొఠారి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : పారిశ్రామిక, వాణిజ్య రంగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ని భద్రపరచాల్సిన అవసరం ఉందని సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బీవై మనీష్ కొఠారి తెలిపారు. భారతదేశ సాంకేతిక రంగం ఒక ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్‌లో ఉందన్నారు. 5జీ అమలు ఎడ్జ్ కంప్యూటింగ్ ద్వారా నడిచే కొత్త వినియోగ కేసులను వేగవంతం చేస్తుందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) మన రోజువారీ జీవితంలో వ్యక్తిగత, పని జీవితాలలో అంతర్భాగంగా మారిందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రారంభించిన సొల్యూషన్‌ల మార్కెట్ 2021-2028 మధ్య 22.8 శాతం అంచనా వేసిన సీఏజీఆర్ తో 2028 నాటికి 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా అన్నారు. మరిన్ని సంస్థలు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సొల్యూషన్‌లను అవలంబిస్తున్నందున.. కనెక్ట్ చేయబడిన ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పరికరాల సంఖ్య (నోడ్‌లు) పెరుగుతుందన్నారు. హాని కలిగించే నోడ్ ఒకసారి రాజీపడినట్లయితే, అది ఇతర నోడ్‌లకు లింక్ కావచ్చున్నారు. ఇది చిన్న డేటా ఉల్లంఘనల నుంచి వినాశకరమైన ప్రభావాలకు దారి తీయవచ్చున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టం కూడా సంభవించవచ్చున్నారు. ఫలితంగా నెట్‌వర్క్ అంతరాయాలు, విలువైన సేవలను కోల్పోతాయన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పరికరాలు అనేక రకాల హార్డ్‌వేర్, ఆపరేటింగ్ సిస్టమ్‌ల కారణంగా వాటి భద్రతా సమస్యలకు ఒకే పరిమాణానికి సరిపోయే అన్ని పరిష్కారాలను కలిగి లేవన్నారు.



## సెల్ఫ్ డిఫెన్స్‌లో రికార్డులు సాధిస్తున్న లక్ష్మీసామ్రాజ్యం...





ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ :ఎన్.లక్ష్మీసామ్రాజ్యం ఎంఎ చేసారు. బ్లాక్‌బెల్ట్ సిక్స్ డాన్,కరాటే బ్లాక్ బెల్ట్ సిక్స్‌డాన్ సాధించారు. ఇంటర్నేషినల్ గోల్డ్‌మెడల్స్ 3సార్లు మార్షియల్ ఆర్ట్స్‌లో సాధించారు.రుద్రమదేవి సెల్ఫ్ డి ఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు. మలేషియా ,శ్రీలంక స్పెషల్ ట్రైనింగ్ పొందారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చేతులమీదుగా 2016 లో షీటీమ్స్‌కు శిక్షణకు గాను అవార్డును పొందారు. 2012లో ఉమెన్స్‌డే సందర్భంగా నాటి ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు చేతులమీదుగా అవార్డును పొందారు. 2009లో నాటి ఏపీ సీఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి నుండి ఉమెన్స్‌డే అవార్డును అందుకున్నారు. గమర్నర్లు, హైకోర్టు జడ్జి,ఐపీఎస డీఐజీల నుండి అవార్డులను అందుకున్నారు లక్ష్మీసా మ్రాజ్యం.నెహ్రూయువక కేంద్రం నుండి 2003, 2008లో పురస్కారాలను అందుకున్నారు. వరల్డ్ గిన్నీస్ రికార్డు2017లో సాధించారు. తెలంగాణ రాష్ట్రం షీటీమ్స్ కు లక్ష్మీసామ్రాజ్యం సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. పోలీస్ అకాడమీలో కూడా శిక్షణఇస్తున్నారు. ఐటీ కంపెనీల్లో మహిళలకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఆర్టీసీలో లేడీ కండక్టర్స్‌కు, పబ్లిక్ సెక్టర్ లో బ్యాంకింగ్ రంగంలో శిక్షణ ఇస్తున్నారు తెలంగాణలో పలు జిల్లాలో కూడా ఆమె ప్రభుత్వరంగసంస్థల్లో సెల్ఫ్‌డిఫెన్స్ శిక్ష ణాతరగతులు నిర్వహించడం విశేషం.

## 18 రోజుల పసికందును లక్ష రూపాయల అమ్మిన కసాయి తండ్రి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : పసికందును కసాయి తండ్రి విక్రయించాడు. పేగు బంధంపై మమకారంతో నాలుగు రోజుల తరువాత తల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటన బండ్ల గూడ రాణా పరిధిలో జరిగింది.పోలీసులు కథనం ప్రకారం.మహ్మద్నగర్లో నివసించే మహ్మద్ ఆసిఫ్(43) డ్రైవర్. ఆస్మాబేగం(31) అతడి భార్య. 18 రోజుల క్రితం ఆస్మాబేగం ఆడ శిశు వుకు జన్మనిచ్చింది. హాఫీజా అని నామకరణం చేశారు.డబ్బు కోసం కన్నబిడ్డను ఆసిఫ్ బేరానికి పెట్టాడు. అబ్దుల్లాపూర్ మెట్కు చెందిన వ్యాపారి చాంద్ సుల్తానా(55) అనే మహిళకు ఆడబిడ్డను అమ్మేందుకు రూ. లక్షకు బేరం కుదుర్చు కున్నాడు. ఈ నెల 8న బిడ్డను బయటకు తీసుకెళ్లాడు. తిరిగి వచ్చాక భర్త వద్ద హాఫీజా కనిపించకపోవడంతో ఆస్మాబేగం ఆందోళనకు గురైంది. బిడ్డ కోసం రోదించింది.బండ్ల గూడ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు భర్తను అదుపులోకి తీసుకు న్నారు.అతనిచ్చిన సమాచారంతో చాంద్ సుల్తానాను అరెస్టు చేసి పసికందును సురక్షితంగా తీసుకొచ్చి తల్లికి అప్పగిం చారు. తండ్రి, చాంద్ సుల్తానాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నూతనంగా భాద్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి ని మర్యాదపూర్వకంగా కల్సి శు భాకాంక్షలు తెలియజేసిన లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్సమ్ శ్రీధర్ గౌడ్, సుధీర్ రెడ్డి,కరుణ్ కుమార్,ప్రవీణ్ రెడ్డి,రోహిత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డిలు కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## హిమాయత్ నగర్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

# ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లు శుక్రవారం హిమాయత్ నగర్ డివిజన్లో పలు అభివృ్ఎద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ డయాగ్నస్టిక్స్ లైన్ లో సిసి రోడ్ , ఆదర్శ్ నగర్ లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురు మాత్రమే మిగులుతారని, త్వరలో బీఆర్ఎస్ ఎల్ పి కాంగ్రెస్లో విలీనం కాబోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు చేస్తే సంసారం.. వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్లు ఆ నలుగురు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతల మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. వారి నాయకత్వంపై విశ్వసనీయత లేదని, నాయకత్వంపై నమ్మకం ఉంటే ఎవరు పార్టీని వీడరని చెప్పారు.




కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువ అని, అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆ పార్టీలోని కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని త్వరలో వారి వివరాలు బయటపెడతానని ప్రకటించారు. కెసిఆర్ ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయింట్మెంట్ కూడా దొరికేది కాదని, దొరికిన గంటల తరబడి వెయిట్ చేయించే వారన్నారు అందుకే విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. సొంత కుటుంబ సభ్యురాలు జైల్లో ఉంటే ఆమెను బయటకు తీసుకురాకుండా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృ్ఎద్ధి పట్ల కార్పొరేటర్ కు ఉన్న అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఎమ్మెల్యే, అధికారుల వెంటబడి పనులను చక్కబెడుతూ ఉండడం అభినందనీయమన్నారు. సీనియర్ నాయకులు రామన్ గౌడ్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారిని తన కుటుంబ సభ్యులుగా భావించటం వారి అదృ్ఎష్టం అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టత కోసం రామన్ గౌడ్ చేపడుతున్న కార్యక్రమాలు ఇతర నేతలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సబిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాము, నాయకులు ఎతిరాజ్ ,డివిజన్ ప్రెసిడెంట్ నయీమ్, మహేష్ ,గణేష్ ,అశ్విన్ ,తాజ్ఖాన్ ,పూర్ణ చందర్, ప్రియా రాజ్వాల్, కొండయ్య, పురుషోత్తం, అభిషేక్, ఇతర బస్తీనేతలు సాయి రెడ్డి ,సుజాత, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణతోనే అబివృద్ధి సాధ్యం

### వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డా. పద్మజ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలను హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కిమ్స్ ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పని చేసే వైద్యులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,నర్సింగ్ విద్యార్థిని,విద్యార్థులు,పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డా. పద్మజ పాల్గొని ప్రసంగిస్తూ చిన్న కుటుం బాలు, అభివృద్ధికి సోపానాలుఅని,జనాభా పెరుగు దలవల్ల ఆనేక సమస్యలు ఉత్పన్నమవుతా యని,ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రసై శ్రద్ధ పెట్టి దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించాలని ఆమె చెప్పారు. వివాహ వయస్సు,తాత్కలిక,శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులపైప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణలో మగవారి పాత్ర పెంచాలని, వాసెక్టమి ఆపరేషన్లు విరివిగా చేయించుటద్వారా ఇల్లాలి ఆరోగ్యంపై ప్రభావం పడకుండా చూడవచ్చున్నారు. ప్రతి వ్యక్తి పరిమిత కుటుంబంతో ఆనందంగా జీవించవచ్చునన్నారు. అనంతరం కిమ్స్ నర్సింగ్ విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డా. అపర్ణ,మాస్ మీడియా అధికారి రాములు,గణాంకాధికారి ఆనంద్‌కుమార్,మాస్ మీడియా అధికారులు వేంకటేశ్వర్లు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే కూల్చివేస్తాం

### -టౌన్ ప్లానింగ్‌అధికారి ఏసీపీ రజిత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ సర్కిల్ 29 పరిధిలో అక్రమ నిర్మాణాలపై గత నెల రోజులుగా పట్టణ ప్రణాళిక అధికారి ఏసీపీ రజిత ఉక్కుపాదం మోపారు. చిలకలగూడా పెట్రోల్ బంక్ పక్కనే ఉన్న ఇంటి నెం.11-1-772 నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాన్ని ఉన్నత అధికారులు జోనల్ కమీషనర్, డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో అధికారి టి.సి.పి. సరిత సేన్, వర్డ్ టౌన్ ప్లానర్ ప్రకాష్, మౌనిక, చైన్ మెన్లు ఆంజనేయులు, నాగయ్య, టాస్క్ ఫోర్స్, డెమోలిష టీమ్‌లు పాల్గొన్నారు.

## నాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం

### జావెద్ హబీబ్ సెలూన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాణ్యత, నమ్మకంతోనే మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా వ్యాపారులు వినియోగదారులకు మంచి సేవలు అందించి వారి ఆదరాభిమానాలు చూరగొనాలని ఎల్బీనగర్ నియోజక వర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. యువత ఉద్యోగా కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని సమాజంలో ఉన్నతులుగా ఎదగాలన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన ద జావెద్ హబీబ్ సెలూన్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కిరణ్‌కుమార్, జైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ పరిసర ప్రాంత వాసులకు నాణ్యమైన సెలూన్ సేవలు అందించాలనే సంకల్పంతో జావేద్ హబీబ్ సెలూన్‌ను ఏర్పాటు చేశామని, ప్రారంభోత్సవ ఆఫర్‌గా ఈనెల 31వ తేదీ వరకు 50 శాతం డిస్కౌంట్‌తో సెలూన్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వైదేహినగర్ కాలనీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని సతీష్‌గౌడ్, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల చెక్కులు పంపిణీ



ఆషాడమాస బోనాలను సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో బోనాల నిర్వాహకులకు చెక్కుల పంపిణీ చేసారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేవుని తోట ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## అక్టోబర్ 2న పరేడ్ గ్రౌండ్‌లో

# గ్లోబల్ పీస్ ర్యాలీ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రస్తుతం ప్రపంచానికి శాంతి అవసరం ఉందని గ్లోబల్ పీస్ ర్యాలీ నేతలు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పాల్ గ్లోబల్ పీస్ ర్యాలీ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ర్యాలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరేడ్ గ్రౌండ్లో జరగనున్న ఈ ర్యాలీకి దాదాపు 200 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. దీని ద్వారా ఆర్థిక అభివృ్ఎద్ధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. కులమతాలకు అతీతంగా ఈ గ్లోబల్ రన్ నిర్వహిస్తున్నందుకు అందరము కలిసి పనిచేయాలని పాల్ విజ్ఞప్తి చేశారు.